# సింగరేణి భూమి హాం ఫట్

- 200 ఎకరాలు అన్యాక్రాంతం
- జోరుగా అమ్మకాలు



**కొత్తగూడెం మార్చి 4 నవభూమి ప్రతినిధి:** సింగరేణి చైర్మన్ అండ్ మానేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం సింగరేణి స్థలాలు కాపాడుకునేందుకు నడుం బిగించారు. అంగుళం జాగా కూడా సింగరేణి ది అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఆయన గతం లోనే ఆదేశించారు. కాగా క్షేత్ర స్థాయిలో పూర్తి వివరాలు లెకనో ఏమో, సమన్వయ లోపమో కానీ సింగరేణి భూములు లకు రెక్కలోస్తున్నాయి. ఇలా లక్ష్మీదేవిపల్లి మండలంలోని దాదాపు 200 ఎకరాలు సింగరేణి భూమి అన్యాయంగా కొందరు ఆక్రమించారు. పంటలు పండిస్తున్నారు. 1/70 యాక్ట్ లో ఉన్న ఈ భూములు గిరిజనేతరులు భూమ్ ఫట్ చేసేశారు.కొందరికి పట్టాలు కూడా వచ్చాయంటున్నారు. ఈ అక్రమణ దారుల్లో పెద్ద తలకాయలే ఉన్నాయట. ఇందులో క్రయవిక్రయాలు కూడా అలవోకగా జరిగిపోతున్నాయి అయిన సింగరేణి పట్టించుకోనవడం లేదు. ఎన్నో ఏళ్లుగా సింగరేణి సంస్థలో ఉన్న భూములు కాలక్రమంగా అన్యాక్రాంతం అవుతూనే ఉన్నాయి. సింగరేణి సంస్థకు ఉన్న 12,500 ఎకరాల భూమి ఉంది ఇందులో లక్ష్మీదేవిపల్లి మండలం లోని హేమచంద్రపురము, చాతకొండ రెవెన్యూ పరిధిలో సింగరేణి భూములు ఉన్నాయి.ఐతే చాతకొండ రెవెన్యూ పరిధిలో ఉన్న సుమారు 200 ఎకరాల సింగరేణి భూములు ఏళ్ల తరబడి కొందరి ఆధీనంలో వెళ్లిపోయాయి. అయిన సింగరేణి అటు వైపు కన్నెత్తి చూడటానికి కూడా సాహసం చేయడం లేదు 1/70 యాక్టో క్రయవిక్రయాలు జరుగుతున్నా రెవెన్యూ అధికారులకు కూడా పట్టడం లేదు. ఇక్కడ భూములు ధరలు బాగా పెరగడంతో జోరుగా క్రయవిక్రయాలు జరిగింది లక్షల్లో చేతులు మారితున్నాయి. చాతకొండ రెవెన్యూ పరిధిలో ఉన్న సింగరేణి భూములు ఏళ్ల తరబడి కొందరి ఆధీనంలో ఉన్న సుమారు 200 ఎకరాల సింగరేణి భూములను సంస్థ ఆధీనంలో తీసుకొని సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.చూడాలి సింగరేణి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటారో..సి అండ్ ఎం డి ఆదేశాలు పాటిస్తారో

# ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం మార్చి 4 నవభూమి ప్రతినిధి:** ప్రారంభం కానున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలను ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష కేంద్రాల వద్దకు సకాలంలో చేరుకోవాలని సూచించారు.జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 9255 మంది విద్యార్థులు మరియు రెండవ సంవత్సరంలో 10003 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 36 పరీక్ష కేంద్రాల లో పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, ఈ సంవత్సరం కొత్తగా ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల కొత్తగూడెంలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు గాను చీఫ్ సూపర్డెంట్ అధికారులు 36 మంది అడిషనల్ చీఫ్ సూపర్డెంట్లు 13 మంది, డిపార్ట్మెంట్ అధికారులు 36 మంది, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు మూడు, కస్టోడియన్ అధికారులు 5 గురు, ఇన్విజిలేటర్లు 550 మంది మరియు 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు వైద్య సహాయం అందించడానికి గాను 72 మంది ఏఎన్ఎం లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# మిర్చి రైతు కంట కన్నీరు

**ఖమ్మం-నవభూమి:** వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి రైతులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. మార్కెట్‌లో తిష్ట వేసుకొని కూర్చున్న వ్యాపారుల చేతిలో నిలువునా మోసపోతున్నారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో సిండికేట్ వ్యవహారం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా ఫరిడవిల్లుతుండడంతో అన్నదాతలు ఆరుగాలం శ్రమించినా ఫలితం శూన్యమంటూ బోరున విలపిస్తున్నారు. ఈ ఏడాది ఎకరాకు కౌలు మొదలుకొని పురుగు మందులు, కూలీలు కలుపుకొని రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు పెట్టుబడి పెడుతున్నారు.

కానీ.. ఈ ఏడాది తామర తెగుళ్ల కారణంగా ఆశించిన స్థాయిలో దిగుబడులు రాలేదు. తీరా చేతికొచ్చిన కొద్ది పంటనూ అమ్ముకునేందుకు మార్కెట్‌కు తీసుకొస్తే ధర తక్కువగా ఉండడంతో రైతులు అయోమయంలో ఉన్నారు. మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లు మొదలైనప్పటి నుంచి గిట్టుబాటు ధర కోసం మొత్తుకుంటున్నా.. అధికారులు, పాలకవర్గ బాధ్యులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు నిత్యం 70-80 వేల బస్తాల మిర్చి వస్తుంటుంది. ఖమ్మం, వరంగల్‌తోపాటు తెలంగాణకు సరిహద్దుగా ఉన్న ఆంధ్రా ప్రాంతం నుంచి సైతం మార్కెట్‌కు పెద్దఎత్తున మిర్చి తరలివస్తున్నది. దీంతో గత సోమవారం ఒక్కరోజే లక్షా 20 వేల మిర్చి బస్తాలు ఖమ్మం మార్కెట్‌కు వచ్చాయి.అత్యధికంగా మార్కెట్‌కు మిర్చి వస్తుందనే సాకుతో వ్యాపారులు క్వింటా మిర్చి ధరను రూ.14 వేలకే పరిమితం చేశారు. జెండాపాటకు వచ్చి మిర్చి ధరను పెంచాల్సిన వ్యాపారులు కేవలం అరకొరగా హాజరై రైతులకు గిట్టుబాటు ధర రాకుండా చేస్తున్నారు. కనీసం రూ.25 వేలు మద్దతు ధర ఇస్తేనే గిట్టుబాటు కలుగుతుందని అన్నదాతలు వాపోతున్నారు.

# నవభూమి

జిల్లా అనుబంధం

05 మార్చి ,2025 బుధవారం పేజీలు:9

www.epaper.navabhoomi.in


## మిర్చి కొనుగోళ్లలో రైతులను మోసం చేస్తే

# కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మార్కెట్‌లో జరుగుతున్న కొనుగోళ్ల జాప్యం పై ఆగ్రహం
- మిర్చిని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని అధికారులకు అదేశాలు
- ఖమ్మం మిర్చి యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి 04:** నాణ్యమైన మిర్చికి ధర తగ్గించి, మిర్చి కొనుగోలు విషయమై రైతులను ట్రేడర్లు మోసం చేస్తే ఏమాత్రం ఉపేక్షించకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ హెచ్చరించారు. నాణ్యత మేరకు మిర్చికి ధర రావడం లేదని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మిర్చి మార్కెట్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిర్చి యార్డును కలియతిరిగి కొనుగోళ్ళను పరిశీలించారు. గిట్టుబాటు ధరకే మిర్చి కొనుగోలు చేయాలని వ్యాపారులకు కలెక్టర్ సూచించారు. తేమశాతం కోసం మిరపకాయలు పట్టుకుని నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, సరుకు బాగానే ఉన్నా తక్కువ ధర చెల్లిస్తున్నందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యతను వ్యాపారులు ఎలా





నిర్ధారిస్తారని అధికారులను ప్రశ్నించారు. మార్కెట్?కు వచ్చిన కలెక్టర్ తో మిర్చి రైతులు, మిర్చి ధరలు గణనీయంగా తగ్గిస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. జెండా పాటకు వేలం వ్యత్యాసంతో వ్యాపారులు మిర్చి కొనుగోళ్లు చేస్తున్నారు. దీంతో చాలా నష్టాలు వస్తున్నాయని రైతులు తెలిపారు. రైతులతో మాట్లాడిన కలెక్టర్ వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిర్చి కొనుగోళ్లలో జాప్యం చేయకూడదని, అన్నదాతలకు వెంటనే చెల్లింపులు చేయాలని వ్యాపారులకు అన్నారు. మిర్చి పంట కొనుగోళ్లు సాగుతున్న తీరుపై, జెండా పాటకు, రైతుకు దక్కే ధరకు పొంతన లేదని, రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదంటూ అధికారులను హెచ్చరించారు. నాణ్యత పేరుతో రైతులను ఖరీదుదారులు నష్ట పరిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వారి లైసెన్స్‌లను కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి బస్తా కొనుగోలు అయ్యే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో రైతులెవరూ ఆందోళన చెందవద్దని ధైర్యపరిచారు. రైతులకు ఇబ్బంది కలిగించే చర్యలు ఏవరు చేసిన ఉపేక్షించబోమని అన్నారు. అన్నదాతలకు న్యాయం జరిగేలా అధికారులు వారికి అండగా ఉండాలని ఆదేశించారు. ఖమ్మం మార్కెట్ లో రైతులకు గిట్టుబాటు ధర అందేలా నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. వ్యాపార లావాదేవీలను, సరుకు నాణ్యతను మార్కెట్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ఇతర శాఖలను సమన్వయం చేసుకుని, రైతుకు సరైన ధర లభించేలా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, అధికారులు, తదితరులు ఉన్నారు.



# వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకుని మృతి



**ఎర్రుపాలెం,నవ భూమి,మార్చి 4 :** జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలోని ఆంజనేయ స్వామి ఆలయ ముఖ్య అర్చకులు ఉప్పల సుదర్శనశాస్త్రి (60) సోమవారం గుండెపోటుతో ఆకాల మృతి చెందారు. సోమవారం సాయంత్రం గుండెనొప్పి రాగా వైద్యం కోసం విజయవాడ వెళుతుండగా మార్గమధ్యంలోమృతిచెందినట్లుకుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని ఇంటికి తీసుకురాగానే ఆలయసిబ్బంది ,అర్చకులు, గ్రామస్తులువచ్చిమృతదేహాన్నిచూసి దుఃఖపర్యంతం అయ్యారు.తన అక్క కుమారుడు మేనల్లుడుఆలయంలో స్వామివారి నిత్యకళ్యాణం నిర్వహించే ముఖ్య అర్చకులు కురవి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి ఇటీవల మృతి చెందారు.ఆ బాధనుండి వారి కుటుంబం కోలుకోక ముందే మరల ఈ సంఘటన జరగటం కుటుంబ సభ్యులను దిగ్భ్రాంతులకు గురిచేసింది. ఆయనకు భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.ఇద్దరు కుమారులు కూడా ఆలయంలోనే అర్చకులుగా పని చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కర్మకర్త ఉప్పల శ్రీరామ చంద్రమూర్తి, ఈవో కొత్తూరు జగన్మోహనరావు,ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,జయదేవ శర్మ,మురళీమోహన్ శర్మ,విజయ దేవశర్మ, కాసులనాటి రామకృష్ణ శాస్త్రి,రాజకీయ పార్టీల నాయకులు,గ్రామస్తులు పాల్గొని నివాళులర్పించారు.

# విద్యతోనే జ్ఞాన సముపార్జన: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి





**కొత్తగూడెం మార్చి 4 నవభూమి ప్రతినిధి:** విద్యతో జ్ఞాన సముపార్జన చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం సింగరేణి ఉమెన్స్ జూనియర్ హాస్టల్ రామవరంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇంటర్ పరీక్షలు జరగబోతున్న తరుణంలో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, కృష్ణవేణి పాల్గొన్నారు

# బాల్య వివాహాలు గోడపత్రిక ఆవిష్కరించిన తహసీల్దార్ వరలక్ష్మి

**వీపనగండ్ల, మార్చి 5 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ ల అవగాహన గురించి గోడ పత్రిక మండల తహశిల్దార్ వరలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,, మండల పరిధిలోని గ్రామాల ప్రజలు తమ పిల్లలకు బాల్యవిహాలు చేయరాదని, ఒకవేళ బాల్యవివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని.

# ఉల్వనూరులో కెరీర్ గైడెన్స్‌పై గిరిజన బాలబాలికలకు అవగాహన సదస్సు

## ■ పాల్గొన్న డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ





**పాల్వంచ మార్చి 4 నవభూమి ప్రతినిధి:** గిరిజన బాలబాలికలు తమ జీవితంలో అత్యున్నత స్థానంలో నిలవడానికి, మనసులో అనుకున్న గోల్ సాధించడానికి కెరిర్ గైడెన్స్ ఎంత గానో ఉపయోగ పడుతుందని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. మంగళవారం పాల్వంచ మండలం లోని ఉలవనూరు ఏ జి హెచ్ ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాలలో 8, 9, 10 వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు, వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన కెరిర్ గైడెన్స్ అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విద్యార్డులు ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించు కొని తాము సాధించి జీవితంలో స్థిరపడ డానికే ప్రేరణ కెరిర్ గైడెన్స్ ద్వారా అవగాహన పెంపొందించుకోవాలని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. పదవ తరగతి విద్యార్థినిలే కాక 8వ, 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు పదో తరగతి అయిపోయిన తర్వాత భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో, ఇప్పటి నుండే కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించే ఉద్దేశంతో విద్యా ఉద్యోగ సమాచారం పిల్లలందరూ తెలుసుకునే విధంగా పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇది ఎంతగానో విద్యార్థినీ విద్యార్థులకు ఉపయోగపడుతుందని దీన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా సంబంధిత ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బాలబాలికల్లో అంతర్గతంగా దాగి ఉన్న టాలెంట్ ను గుర్తించి, వారు ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో వారికి సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. పదవ తరగతి పరీక్షలలో పిల్లలందరూ మంచి గ్రేడులలో పాసయ్యేలా సంబంధిత హెచ్ఎం, సబ్జెక్ట్ టీచర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతిరోజు విద్యార్థినిలు పాఠశాలల్లో పెట్టిన చార్టులు చదివి వాటిలోని సారాంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోని మనసులో ఒక గోల్ ఏర్పాటు చేసుకొని సామర్థ్యాలను పెంచుకోవాలని అన్నారు. కెరియర్ గైడెన్స్ పై పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ శాఖలలో పని చేసే నిష్ణాతులైన ఉద్యోగస్తులు వారు ఉద్యోగాలు ఎలా పొందారో వాటికి సంబంధించిన సాధకబాదాల గురించి విపులంగా వివరించారని, ప్రతి ఒక్కరూ శ్రద్ధగా విన్నారు కాబట్టి భవిష్యత్తులో మీరు ఏమి కాదల్చుకున్నారో ఇప్పటినుంచే ప్రణాళికల రూపొందించుకుని ముందుకు పోవాలని అన్నారు. చాలామంది విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఏమి కాదల్చుకున్నారో చాలా విపులంగా వారి మనసులోని మాటను చెప్పారని, చాలా సంతోషం మీ తల్లిదండ్రులు మీ మీద ఎంతో నమ్మకంతో మీ భవిష్యత్తు బాగుపడాలని కూలి పనులు చేసుకుంటూ మిమ్మల్ని చదివిస్తున్నారని వారి నమ్మకాన్ని వామ్మో చేయకుండా వారి కోరిక నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ డి ఈ స్పెషల్ ఆఫీసర్ మధుకర్, తాహసిల్దారు వివేక్, ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి, ఎంఈఓ శ్రీరామమూర్తి, అగ్రికల్చర్ ఆఫీసర్ శంభో శంకర్, మెడికల్ ఆఫీసర్ తేజశ్రీ, డి ఈ ఈ సుధా, ఎస్సై సురేష్ లతో పాటు ఇతర శాఖల సిబ్బంది, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# రవన్న 9వ వర్ధంతి సభను విజయవంతం చేయండి



**ములకలపల్లి మార్చి 4 నవభూమి:** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ములకలపల్లి అన్నపరెడ్డిపల్లి సంయుక్త మండల కమిటీ పిలుపు ఆధ్వర్యంలో మార్చి తొమ్మిదోవ తేదీన ఖమ్మంలో జరిగే రాయల సుభాష్ చంద్ర బోస్ తొమ్మిదో వర్ధంతి సభను విజయవంతం చేయాలని సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ముద్రించిన పోస్టర్లను మంగళవారం మండల కేంద్రంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్బంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నూపా భాస్కర్, అఖిల భారత ఐక్య రైతు సంఘం ఏ.ఐ.యు.కె.ఎస్ జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్ లు మాట్లాడుతూ మితవాద, అతి వాదాలకు వ్యతిరేకంగా ప్రజాపంథాకై, పోరు నడిపిన రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న తొమ్మిదో వర్ధంతి సభను, రవన్న మెమోరియల్ ట్రస్ట్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి తొమ్మిదో తేదీన ఉదయం పదకొండు గంటలకు ఖమ్మంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని, అందుకు ములకలపల్లి మండలంలోని రైతులు, కూలీలు, యువకులు, విద్యార్థులు, కార్మికులు, ప్రజా స్వామిక వాదులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మంగళవారం ములకలపల్లిలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శిగా ఆ తర్వాత సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీకి రాష్ట్ర కార్యదర్శిగా, దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడని వారు తెలిపారు. కేంద్ర కమిటీ నాయకునిగా ఉండి ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్దాల కాలం పాటు నాయకత్వం వహించి తీవ్ర కృషి ని కొనసాగించాడని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ, మండల నాయకులు సాత్రబోయిన వెంకటేశ్వరావు, కారం వెంకటేశ్వర్లు, టియుసిఐ ఏరియా కమిటీ సభ్యుడు బత్తుల ఆంజనేయులు, గ్రామ నాయకులు కీసరి బాబురావు, సాత్రబోయిన సత్యనారాయణ, నూపా రవికిరణ్, కొర్సా ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# దుర్గమ్మ ఉత్సవాలలో పాల్గొనడం ఎంతో సంతోషదాయకం: హనుమాన్ల తిరుపతిరెడ్డి

**రాయపర్తి మార్చి 4 (నవభూమి ):** రాయపర్తి మండలడా ఏకే తండా గ్రామంలో జరుగుతున్న దుర్గమ్మ ఉత్సవాల సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు.. స్థానికులతో కలిసి ఉత్సవాలలో పాల్గొని,అమ్మవారికి శాస్త్రోప్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్న నియోజకవర్గ నాయకులు %డ%తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి ఈ సందర్భంగా తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ "హనుమాండ్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ. స్థానిక ప్రజలతో కలిసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం సంతోషదాయకంగా ఉంది అని, నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారు తెలిపారు,ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా నేరుగా ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు,పరిష్కరించుకోవాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా నాయకులు పనిచేయాలని సూచించారు. ఈ



కార్యక్రమంలోమాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డిలి,తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్..

## సమాజంలో గౌరవప్రదంగా జీవించాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి



**కొత్తగూడెం మార్చి 4 నవభూమి ప్రతినిధి:** సమాజంలో ట్రాన్స్ జెండర్స్, సెక్స్ వర్కర్స్ గౌరవప్రదంగ జీవించాలని వారి హక్కులు, సంరక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నాయని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. మహిళల రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని వివిధ పరిస్థితిల కారణంగ సెక్స్ వర్కర్ గ మారిన మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగ ఉండాలని తెలిపారు,వారి పట్ల ఎవరు వీక్ష చూపరాదని అన్నారు. ఈ సందర్భంగ ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్ కు ఉన్న సమస్యలను న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం తదనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు కొత్తగూడెం ఉన్న ట్రాంజెండర్స్ ,సెక్స్ వర్కర్స్ కు ఉచిత బియ్యాన్ని మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సమక్షంలో పంపిణీ చేశారు. పంపిణీ అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతినెల ట్రాన్స్ జెండర్, సెక్స్ వర్కర్స్‌కు ఉచిత బియ్యాన్ని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతినెల పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సెక్యూర్ ఎన్జీవో ప్రాజెక్ట్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు, సెక్యూరిఎన్జీవో రాజేంద్ర ప్రసాద్, పాల్గొన్నారు

## శ్రీపాల్ రెడ్డి ఎన్నిక పట్ల పిఆర్‌టియు హర్షం



**గార్ల, నవభూమి, మార్చి 4:** ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ గా పి ఆర్ టి యు అభ్యర్థి సింగిల్ శ్రీపాల్ రెడ్డి విజయం సాధించడం పట్ల పి ఆర్ టి యు గార్ల మండల కమిటీ మంగళవారం హర్షం వ్యక్తంచేశారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లా ఉపాధ్యాయులు సమర్థుడైన నాయకుడిని ఎన్నుకున్నారని, శ్రీ పాల్ రెడ్డి ఉపాధ్యాయులు నేడు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేస్తారనే ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో పి ఆర్ టి యు మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చింతనిప్పు రమేష్, మహ్మద్ అలీ, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, రమేష్, పద్మావతి, సంపత్ కుమార్, ఫయాజ్, వీరస్వామి, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

■ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం / మణుగూరు మార్చి 4 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మణుగూరు ప్రభుత్వాసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో కలియ తిరుగుతూ జనరల్ వార్డు, ఇన్ పేషెంట్ వార్డ్, ల్యాబ్, స్కానింగ్, డయాలసిస్ యూనిట్ లను పరిశీలించి రోగులతో మాట్లాడారు. రోగులతో మాట్లాడుతూ వైద్య సరిగ్గా అందుతున్నాయా, మందులు ఇస్తున్నారా, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా, ఎన్ని రోజుల నుండి ఆసుపత్రిలో ఉంటున్నారు లాంటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి పేదవారు వస్తారని, వారికి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని, వీటిని ప్రజలు ఉపయోగించుకునేలా చూడాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గైనకాలజిస్ట్ డాక్టర్ అజంతా తో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పోషక ఆహార గురించి అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రిలో రానున్న వర్షాకాలంలో స్లాబ్ లీకేజ్ లేకుండా చేయవలసిన మరమత్తుల వివరాలను నివేదికలు సమర్పించాలని ఆసుపత్రి సూపర్డెంట్ ను ఆదేశించారు. ఆస్పత్రిలో బ్లడ్ స్టోరేజ్ ని అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో డయాలసిస్ కోసం వచ్చే రోగులు అందరికీ సేవలు అందించాలని, డయాలసిస్ సేవల కోసం వచ్చే వారిని నిరీక్షించకుండా త్వరితగతిన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో ఆస్పత్రికి కావలసిన వసతులు మరియు ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రక్త పరీక్ష కేంద్రం మరియు స్కానింగ్ కేంద్రంలో కావలసిన యంత్ర పరికరాల కోసం నివేదికలు సమర్పించాలని, వాటిని త్వరలోనే మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ పరిస్థితిలో కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపర్డెంట్ సునీల్, ఆర్ఎంవో గౌరీ ప్రసాద్, డ్యూటీ డాక్టర్లు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలి

■ అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

■ వైరా మండలంలో క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్







ఖమ్మం/వైరా, నవభూమి, మార్చి 04: వేసవిలో వడ గాల్పుల పట్ల అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ఉపాధి హామీ కార్మికులకు సూచించారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలో ఉపాధి హామీ కూలీలను కలిసి ముచ్చటించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అందుతున్న సేవలు, ప్రభుత్వ పాఠశాలల్లో వస్తున్న మార్పులు, తదితర అంశాలను అదనపు కలెక్టర్ వివరించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పని వేళలో మార్పులు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పని ప్రదేశాల వద్ద అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పని ప్రదేశాల మధ్య చల్లని త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వేసవి కాలంలో ప్రతి రోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆభరణాలు చోరీ చేస్తున్న ఏడుగురి అరెస్టు

**పాపన్నపేట, నవభూమి:** వరుస దొంగతనాలకు పాల్పడుతూ మహిళల మెడలో ఉన్న బంగారు ఆభరణాలను దొంగిలించే ఏడుగురు నిధితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం పాపన్నపేట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 3న రాత్రి పూట ఏడుపాయల దేవస్థానం పరిసరాలలో పాపన్నపేట పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఓ ఆటోలో అనుమానాస్పదంగా కూర్చున్న కొందరు వ్యక్తులను గమనించారు. అది గమనించిన నిందితులు పారిపోవడానికి యత్నించగా వెంటనే పోలీసులు వెంబడించి అదుపులోకి తీసుకుని విచారించారు. నేరం అంగీకరించిన నిందితులు ఏడుపాయల దేవస్థానం పరిసరాలలో భక్తులు నిద్రిస్తున్న సమయంలో సత్రాలలోకి వెళ్లి బంగారు ఆభరణాలు దొంగిలించామని తెలిపారు.



# కుల గణన సర్వే రెమ్యూనరేషన్ చెల్లించాలి

## టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు



**ఆళ్లపల్లి మార్చ్ 5 నవభూమి:** కుల గణన సర్వే నిర్వహించిన ఎన్యుమరేటర్లకు, సూపర్ వైజర్లకు రెమ్యూనరేషన్ నేటి వరకు అందలేదని, టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ జిల్లాలకు నిధులు మంజూరు చేసినప్పటికి రెమ్యూనరేషన్ అందక పోవటం వలన సర్వే నిర్వహించిన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు మానసికంగా ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే అధికారులు స్పందించి రెమ్యూనరేషన్ చెల్లింపులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బాల్య మిత్రుడికి బాసటగా నిలిచిన 1990-91 మిత్ర బృందం



**చర్ల మార్చి 4 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం స్నేహం ఎంతో మధురమైనది. స్నేహానికి లింగ వయోభేదం ఉండదు. ఎన్ని తరాలు మారినా మారనిది స్నేహం ఒక్కటే. అందుకే 1990 -91 వ సంవత్సరంలో 10 వ తరగతి చదివిన మిత్ర బృందం స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ బాల్య మిత్రుడికి అండగా నిలిచారు. వివరాల్లోనికి వెళ్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని మారుమూల గిరిజన ఉంజుపల్లి గ్రామానికి చెందిన ఇర్ప ముత్తయ్య కు చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లపూర్తిగా కాలిబూడిదయయింది. దీనికి తోడు రెండు నెలల క్రితం మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంగా ఒక యాక్సిడెంట్ లో కాలు విరిగింది. దాంతో అతడు పూర్తిగా మంచానికే పరిమితమయ్యాడు. రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరుపేద యొక్క హీన స్థితిని చూసి చలించిన మిత్రబృందం మేమున్నామంటూ ముందుకు వచ్చారు. బాల్య మిత్రుడికి తక్షణ సాయంగా 25 వేల రూపాయలతో ఇంటి నిర్మాణానికి కావాల్సిన సిమెంటు రేకులు సిమెంటు సిమెంటు స్తంభాలు అందించి స్నేహమంటే ఇదేరా అంటూ 1990-91 పదవ తరగతి మిత్రబృందం ఆపదలో ఉన్న స్నేహితుడికి అండగా నిలిచారు. ఆపదలో ఉన్న మిత్రుడికి అండగా నిలిచిన ఆ మిత్ర బృందానికి గ్రామస్తులు మరియు పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటేశ్వర్లు పున్నం రామకృష్ణ ఎడారి సత్యనారాయణ హర్షవర్ధన్ వందే త్రిమూర్తులు గుంటుపల్లి రవి కొంగూరి వెంకటేశ్వర్లు దొమల రాజేశ్వరి సమంతకమణి తడికల రాజు తదితరులు పాల్గొన్నారు

# నేటి నుంచి ఇల్లందు కోర్టులో మెగా లోక్ అదాలత్

**టేకులపల్లి మార్చి 4 నవభూమి ప్రతినిధి:** ఈనెల 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఇల్లందు కోర్టులో మెగా లోక్ అదాలత్ జరుగుతున్నట్లు టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపారు. తమ పైన గానీ తమకు తెలిసిన వారి పైన గాని ఎలాంటి కేసులు ఉన్నా వారితో రాజీ చేసుకుని లోక్ అదాలత్ కు హాజరు కావచ్చని, దాంతో కేసులు పూర్తిగా అంటే శాశ్వతంగా క్లోజ్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. లోక్ అదాలత్ ద్వారా కొట్టుకున్న, చీటింగ్, దొంగతనం, వివాహం తదితర కేసులను రాజీ ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎస్సై విజ్ఞప్తి చేశారు.

# నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలుకు పక్కా ప్రణాళిక రూపొందించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ
- వేసవిలో విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ కోర్సులు ఏర్పాటు
- జీవనోపాధి, నైపుణ్య సముపార్జన, అవగాహన (సంకల్ప్) కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్






**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, మార్చి 04:** నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలుకు పక్కా ప్రణాళిక రూపొందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఉపాధి అధికారి కార్యాలయం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ అక్విజిషన్ అండ్ నాలెడ్జ్ అవేర్నెస్ ఫర్ లైవ్లిహుడ్ ప్రమోషన్ (సంకల్ప్) కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. సంకల్ప్ కార్యక్రమ అమలుకు తీసుకోవాల్సిన కార్యాచరణపై అధికారులతో అదనపు కలెక్టర్ చర్చించి, పలు సూచనలు చేశారు. కెరియర్ కౌన్సిల్ సెల్, ప్రతి కళాశాలలో నైపుణ్య శిక్షణ, స్కిల్స్ సెల్, స్కిల్ డెవలప్మెంట్ గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖల ద్వారా నైపుణ్య అభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్ క్రింద చేపట్టే కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను సమన్వయం చేసుకుంటూ శిక్షణ నుంచి చిన్న వ్యాపారం ప్రారంభించే వరకు అవసరమైన సహాయ, సహకారాలను అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. యువతకు ప్రస్తుత ట్రెండ్, డిమాండ్ ప్రకారం అవసరమైన కోర్సులలో శిక్షణ అందించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. యువతకు అందించే కోర్సుల వివరాలు, అర్హత, వసతి అంశాలను పూర్తిగా ప్లాన్ చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్న వివిధ వర్గాల రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో సమ్మర్ సమయంలో నెల రోజుల పాటు ప్రత్యేక ప్రొగ్రాం క్రింద వివిధ కోర్సులలో శిక్షణ ఏర్పాటు చేయాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు స్కిల్ అప్ గ్రెడేషన్, వారి వారసులకు కెరియర్ గైడెన్స్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఐటీడీఏ ద్వారా శిక్షణా కార్యక్రమాలు, టీ- ఐడియా, టి - ప్రైడ్, పీఎం విశ్వకర్మ, పిఎంఎఫ్ఎంఈ, ఉపాధి కల్పన మొదలగు వివిధ కార్యక్రమాల వినియోగిస్తూ నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలుకు చర్యలుచేపట్టాలని, సంపూర్ణ అవగాహనతో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రైతు వేదికలను వినియోగిస్తూ ఆధునిక సాగు పద్ధతులు, వివిధ పంటలు, హార్టికల్చర్, వ్యవసాయ అధికారి పరీక్షలపై అవగాహన కల్పన కార్యక్రమాలకు చర్యలు చేపట్టాలని అన్నారు. అధికంగా పంట పండిస్తున్న రైతుల సాగు పద్ధతులు అనుభవాలను ఇతరులకు తెలిసేలా చూడాలని అన్నారు. డి మార్ట్ వంటి వాణిజ్య కార్యకలాపాలకు వినియోగపడేలా కూరగాయల పెంపకం, పూల మొక్కల పెంపకం ప్రోత్సహించాలని అన్నారు. జిల్లాలో వివిధ శాఖల క్రింద చేపట్టే నైపుణ్య శిక్షణ కార్యక్రమాలపై ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయాలని సోమవారం మరోసారి సమావేశం నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఈ.డి. నవీన్ బాబు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పురంధర్, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ వి. విజేత, జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. సుజాత, ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ ఏ. శ్రీనివాస రావు, వ్యవసాయ, కార్మిక శాఖ, ఎస్టీ వెల్ఫేర్, డి.ఆర్.డి.ఓ కార్యాలయ, బ్యాంక్ అధికారులు,పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకే టాలెంట్ టెస్ట్

- అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్






**గుండాల మార్చి 4 నవభూమి:** స్థానిక గుండాల మండలంలో ప్రభుత్వ పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు వాగబోయిన రమేష్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వంతో పాటు సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఈ టాలెంట్ టెస్ట్ ప్రతిఏటా నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా వచ్చే బోర్డు ఎగ్జామ్స్ కు ముందస్తుగా ఇదొక ప్రాక్టీస్ గా విద్యార్థులకు ఉపయోగపడుతుందని, పదవ తరగతి పరీక్షలు జీవితంలో మొదటి మెట్టు లాంటిదని దీన్ని బలంగా వేస్తేనే మిగిలిన మెట్లు కూడా సులువుగా ఎక్కవచ్చని వారన్నారు. ఏఐఎస్ఎఫ్ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క పరీక్షలో బహుకరణ జరిగింది. మొదటి బహుమతి సాధించినటువంటి ఎల్ భాను జడ్పీ హెచ్ ఎస్ 5 వేలు, ద్వితీయ బహుమతి ఈ రాజేష్ 3 వేలు, తృతీయ బహుమతి జె కిషోర్, గురుకులం 2వేలు, షీల్డ్ బహుమతులు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ప్రముఖ వ్యాపరవేత్త మానాల వెంకటేశ్వర్లు విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పరీక్షలో పాల్గొన్న విద్యార్థులకి ప్రగతి విద్యాలయం పాఠశాల కరస్పాండెంట్ తాటిపల్లి సత్యం పెన్నులు బహుకరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె షాహిద్ గడ్డం శ్రీనివాస్, సమ్మయ్య, వినయ్, నాసిర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు మానాల శ్రావణ్, నాగరాజు, రాంబాబు గురుకులం ప్రిన్సిపల్ సత్యనారాయణ, పిఈటి తదితరులు పాల్గొన్నారు

# చదువు, జీవితంలో సర్వోన్నత స్థానానికి చేరుస్తుంది

### మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్



**కొత్తగూడెం మార్చి 4 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం చిన్న బజార్ లక్ష్మీ దుర్గా టెక్స్టైల్ అధినేత బోగ ప్రసాద్  మెదర బస్తీ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. అలాగే జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో రామవరం జెడ్.పి యస్ ప్రభుత్వ పాఠశాలలో, నేతాజీ ప్రభుత్వ పాఠశాలలో. పరీక్ష అట్టల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ, మనం రేపు ఎలా జీవించాలో మన చదువు నిర్ణయిస్తుంది అని కష్టపడి ఇష్టం తో చదవాలని కోరారు. ఈ ఇరవై రోజుల మీ కష్టం మిగతా నలభై - యాభై సంవత్సరాల బంగారు భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుంది కనుక సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. దాత ప్రసాద్ మాట్లాడుతూ బాగా చదువుకుని మన ఊరికి మంచి పేరు తెవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. వి . యల్ కూమార్, టీచర్లు శ్రీనివాస్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే విద్యుత్ చౌర్యం





**కొత్తగూడెం మార్చి 4 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం పట్టణంలోని ప్రగతినగర్ లో పాత కల్వర్టు కూలగొట్టి కొత్తది కట్టేందుకు శిధిలాలు తొలగింపులో భాగంగా ఎలక్ట్రికల్ బ్రేకర్ తో శిథిలాలను ముక్కలుగా చేశారు. కల్వర్టు సమీపంలోనే ఉన్న విద్యుత్తు మెయిన్ లైన్ నుండి హుక్కులు వేసి, విద్యుత్ చౌర్యం చేసి బ్రేకర్లతో పని చేశారు. ఈ తంతు మొత్తం మున్సిపాలిటీ డిఈఈ కూడా గమనించారు. అయినా కొన్ని గంటలపాటు ఇలాగే చౌర్యం చేసిన విద్యుత్ బ్రేకర్లకు పని చెప్పారు. ఈ విషయాన్ని నవభూమి ప్రతినిధి సచిత్రంగా విద్యుత్ శాఖ సూపర్నెంట్ ఇంజనీర్,డివిజనల్ ఇంజనీర్ల దృష్టికి తీసుకు వెళ్లడంతో వారు విద్యుత్తు విజిలెన్స్ అధికారులను పని ప్రదేశానికి ప్రదేశానికి పంపారు. బాగా అప్పటికే హుక్కులను తొలగించారు. విద్యుత్ శాఖ అధికారులు ఏం చర్య తీసుకుంటారో వేచి చూడాలి. కాగా ఇదే కల్వర్ట్ కోసం ముర్రెడులో లభించే నాసిరకం ఇసుకను పని ప్రదేశంలో డంప్ చేశారు. నాసిరకం ఇసుక విషయం నవభూమి మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళింది. ఇసుక మారుస్తారో అదే ఇసుకతో పని చేస్తారో, అసలు ఎక్కడి ఇసుక వాడాలో తెలియాల్సి ఉంది.

# ఉమెన్స్ సెల్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

**కొత్తగూడెం మార్చి 4 నవభూమి ప్రతినిధి:** సింగరేణి ప్రధాన కార్యాలయములో అంతర్జాతీయ మహిళా దినోత్సవం-2025 సంధర్భముగా కార్పొరేట్ ఏరియా పరిధిలోని అన్ని డిపార్ట్మెంట్ల లలో పనిచేసే మహిళా అధికారులకు, ఉద్యోగులకు, అప్రెంటిస్ ఉద్యోగులకు మహిళా కాంట్రాక్ట్ కార్మికులకు మంగళవారం ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ %ఃడ%పిఎం మరియు ఉమెన్స్ సెల్ కన్వీనర్ కవితా నాయుడు గారు ముఖ్య అతిధిగా హాజరై ఈ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, ఈ ఆటల పోటీలలో అత్యధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు, కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులు పాల్గొనడం చాలా సంతోషం అని అన్నారు. సింగరేణి సంస్థ ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తూ మహిళలను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనిలో భాగంగా కార్పొరేట్ ఏరియా పరిధిలోని మహిళా అధికారులకు, ఉద్యోగులకు మరియు మహిళా కాంట్రాక్ట్ కార్మికులకు, అప్రెంటిస్ ఉద్యోగులకు బాంబ్ ఇన్ సిటీ , పాసింగ్ బాల్ మరియు మ్యూజికల్ చైర్ వంటి పోటీలు నిర్వహించారు. ఈ ఆటల పోటీలలో గెలుపొందిన మహిళా



ఉద్యోగులకు మార్చి 8 వ తేదీన సాయంత్రం 3.00 గంటల నుండి సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగే మహిళ దినోత్సవ వేడుకలలో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేసారు.ఈ కార్యక్రమములో ఉమెన్స్ డే ఆర్గనైజర్స్ పి.కిరణ్మయి, బి. సుమలత, డి.శారద, కే.రమ, ఏ.విజయ కుమారి, జిబి. అరుణకుమారి, కే.శైలజ, ఎన్.గౌతమి, బి.మౌనిక, ఏ.అరుణకుమారి, అక్బర్ జన్నత్ నిషా మరియు కార్పొరేట్ ఏరియా మహిళా అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు

# ఏఐ ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్యాబోధన

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 5వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాల పెంపు లక్ష్యం
- ఖమ్మం జిల్లాలో 7 పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు
- 53వ డివిజన్ ఎన్ఎస్పి. కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏఐ తరగతి విద్యా బోధనను పరిశీలించిన జిల్లా కలెక్టర్









**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి 04:** సర్కారు బడిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేథ)ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన చేసేందుకు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 53వ డివిజన్ ఎన్.ఎస్.పి. కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏ.ఐ. విద్యా బోధనను పరిశీలించి, ఏ.ఐ. విద్యా బోధనకు అవలంబిస్తున్న పద్ధతులను తెలుసుకున్న కలెక్టర్ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ  ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏ.ఐ.) ను వినియోగిస్తూ విద్యార్థులను ఆకట్టుకునేలా సులభ రీతిలో బోధన ప్రారంభించాలని అన్నారు. విద్యార్థులకు మంచి లెర్నింగ్ ఎక్స్పీరియన్స్ దక్కేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకు ఏ.ఐ. సహాయంతో నూతన బోధన పద్ధతులను ప్రవేశపెట్టిందని, మన ఖమ్మం జిల్లాలో 7 ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏ.ఐ. విద్యా బోధనను ప్రారంభిస్తున్నామని, ఖమ్మం అర్బన్ ప్రాంతంలో నాలుగు పాఠశాలలు, నేలకొండపల్లి మండలం సింగిరెడ్డి పాలెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సత్తుపల్లి మండలంలోని సిద్ధారం, ఎన్టీఆర్ నగర్ లలో ప్రాథమిక పాఠశాలలో ఈ బోధన ఏర్పాటు చేశామని అన్నారు. ఏ.ఐ. కోర్సు ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఉంటుందని, విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా బోధన జరిగేలా ఏ.ఐ. కోర్సులు రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి వరకు చదివే విద్యార్థులకు కనీస అభ్యాస సామర్థ్యాలు పెంచేలా ఏ.ఐ. ను వినియోగించడం జరుగుతుందని, పిల్లలు తెలుగు, ఆంగ్లం బాగా చదివి, రాసేలా, గణిత అంశాల్లో పట్టు సాధించేలా చూడడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఎన్.ఎస్.పి. పాఠశాలలో 3 నుండి 5వ తరగతిలో వెనకబడిన ప్రతి 10 మంది విద్యార్థులను ఎంపిక చేసి, ప్రస్తుతం తెలుగు, గణితంలో ఏ.ఐ. ద్వారా పాఠాలను బోదించడం జరుగుతుందని అకడమిక్ మానిటరింగ్ అధికారి రవి కుమార్ కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో ఏఐ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారులతో ముచ్చటించారు. పిల్లలతో ఏ.ఐ. ద్వారా తెలుగు చదివించి వాటి అర్థం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ అధికారి కె. రవి కుమార్, ఎం.ఈ.ఓ. శైలజా లక్ష్మీ, జి.సి.డి.ఓ. తులసి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్రి వెంకన్న, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# రూ.5.20 కోట్ల విలువైన గంజాయి కాల్చివేత

### 1040 కేజీల గంజాయి దహనం



**కొత్తగూడెం మార్చి 4 నవభూమి ప్రతినిధి:**-జిల్లాలోని ఐదు పోలీస్ స్టేషన్లల్లో 30 కేసుల్లో పట్టుకున్న 1040 కేజీల గంజాయిని మంగళవారం కాల్చివేశారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాల్‌రావుపేట గ్రామంలో ప్రభుత్వ అమోదాం పొందిన ఓ కన్సటింగ్ లిమిటెడ్‌లో గంజాయిని దహనం చేశారు. ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి అదేశాలతో అశ్వారావుపేట, పాల్వంచ, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు , భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని రూ. 5. 20 కోట్ల విలువ చేసే గంజాయిని దహనం చేశారు.

# కట్టుకున్న భార్య పైనే హత్యాయత్నం చేసిన భర్త

### భార్య పరిస్థితి విషమం, కొత్తగూడెం కు తరలింపు





**పాల్వంచ మార్చి 4 నవభూమి ప్రతినిధి:** అనుమానం పెనుభూతమైంది, ఆగ్రహం కట్టలు తెంచుకుంది ఇంకేముంది అగ్నిసాక్షిగా పెళ్లాడిన భార్య పైనే భర్త కత్తితో దాడి చేసి అత్యాయత్నానికి పాల్పడిన ఘటన పాల్వంచలో మంగళవారం చోటుచేసుకుంది. ఈ సంఘటన కు సంబంధించిన వివరాల్లోకి వెళితే పట్టణ పరిధి లోని బొల్లోరుగూడెం లోని వర్తక సంఘం రోడ్ లో నివాసముంటున్న రవీందర్ మంగళవారం ఉదయం భార్య లక్ష్మి పై అనుమానంతో గొడవపడ్డాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం పెరిగింది. చివరకు భార్య లక్ష్మి ఇంటి నుండి బయటికి వచ్చింది. ఈ క్రమంలో భార్య స్థానిక పోలీస్ స్టేషన్ వెళుతుందనే అనుమానం తో, భర్త రవీందర్ వెంబడించాడు. మున్సిపల్ కార్యాలయం వద్ద నిలుచొని ఉన్న భార్యపై భర్త అందరూ చూస్తుండగానే కత్తితో దాడి చేసాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి, రక్తపు మాడుగులో కొట్టుకుంటున్న లక్ష్మి ని చూసి చుట్టుపక్కల వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రురాలని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు భర్తను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# పరీక్ష రాసే విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి

### ■ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అభిమన్యు




**భద్రాచలం మార్చి 4 నవభూమి ప్రతినిధి:** ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అభిమన్యు డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా అందులో పాల్గొని మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉండడంతో విద్యార్థులు పరీక్ష హాల్లో అసౌకర్యానికి గురవుతారని, అందుకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు, తాగడానికి మంచినీరు ప్రతి గదిలో ఏర్పాటు చేయాలని. నిబంధనల పేరుతో విద్యార్థులను ఇబ్బందుల గురిచేయ వద్దని, అలాగే వారికి మరుగుదొడ్లు కూడా శుభ్రంగా ఉంచే విధంగా చూడాలని విధుల నిర్వహిస్తున్న సిబ్బందికి సైతం అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, అలాగే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు వెళ్లే సందర్భంలో అన్ని రకాల ప్రజలు వాహనదారులు కూడా సహాయ సహకారాలు అందించాలని, ఆర్టీసీ బస్సులు సైతం విద్యార్థుల పరీక్షల సమయానికి అనుగుణంగా నడపాలని, ప్రైవేటు యాజమాన్యాలను కూడా విద్యార్థులను పరీక్షలకు దూరం చేసే పద్ధతులకు భిన్నంగా వివరించాలని, హాల్ టికెట్లను అందరికీ అందించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగిన విద్యార్థులు ఒక్కరిలో ఎవరైనా పరీక్ష రాయడానికి ఇబ్బందులకు పడ్డ ఎస్ఎఫ్ఐ తరఫున పరీక్షా కేంద్రం వద్దనే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, విద్యార్థులు ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకునే విధంగా ఈ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఎస్ఎఫ్ఐ కోరుకుంటుందని అన్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నాగకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర, సాయి, కిరణ్, సుమన్, చందు తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి పాప వైద్యానికి యాభై వేలు వితరణ

### ■ చాలువాది ప్రకాష్, అతని మిత్ర బృందం, పలువురు చిన్నారులు









**పాల్వంచ మార్చి 4 నవభూమి ప్రతినిధి:** వేడి నీళ్లలో పడి అరవై శతానికి పైగా శరీర భాగం ఉడికిపోయిన ఓ నాలుగెళ్ళ చిన్నారికి వైద్యం నిమిత్తం పాల్వంచ జిఎస్ కన్వెన్షన్ హాల్, చలవాది ట్రస్ట్ అధినేత చలవాది ప్రకాష్, తన మిత్ర బృందం తో కలిసి యాభై వేల రూపాయలు సోమవారం వితరణ గా పాప తల్లితండ్రులకు అందచేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడెం కు సమీపంలో ఉన్న రామవరం నివాసులైన ఎండీ సబియానవాజ్, కళ్యాణ్ దంపతులకు నాలుగు సంవత్సరముల వయస్సు గల చిన్న పాప వేడి నీళ్లలో పడి పాప వెనుక భాగం 60 శాతం పైన ఉడికిపోయింది. పాపను కొత్తగూడెం హాస్పటల్లో చూపించగా, ఖమ్మం కు తీసుకువెళ్లాలని సూచించారు. దీంతో ఖమ్మం లోని ఒక ప్రైవేట్ హాస్పటల్ నందు చేర్పించారు. అయితే పాప వైద్యానికి చాలా ఖరీదైన ఇంజక్షన్స్, మెడిసిన్స్ అవసరం పడతాయని, సుమారుగా లక్షన్నర పైగా ఖర్చు అవుతాయి అని వైద్యులు తెలుపటం తో నీరసించి పోయారు. వీరికి ఆరోగ్యశ్రీ కార్డు కూడా లేదు, పాప వాళ్ళ నాన్న ఆటో డ్రైవర్, వాళ్ళ అమ్మ గృహిణి, చాలా నిరుపేదలు కావడతో వారికి తెలిసిన బ్లడ్ డోనర్ కన్నా అనే వ్యక్తి ద్వారా ప్రకాష్ గురించి తెలుసుకొని, పాల్వంచ కు వచ్చి పాప ట్రీట్మెంట్ కి ఏమైనా సహాయం అందించాలని ఆర్ధించగా, పాప పరిస్థితి ని చూసి చలించి పోయిన ప్రకాష్, అతని మిత్ర బృందం 24 గంటలలో పాప ట్రీట్మెంట్ కి కావాల్సిన అమౌంట్ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక జిఎస్ కన్వెన్షన్ హాల్, చలవాది ట్రస్ట్ అధినేత చలవాది ప్రకాష్ మాట్లాడుతూ ఇలాంటి సమాజ సేవ నిమిత్తం చిన్నపిల్ల వాళ్లు కూడా ముందుకు వస్తున్నారని, ఐదు సంవత్సరముల జె చక్రి అనే చిన్న బాబు అతని కిట్టి బ్యాంకులో దాచుకున్న 2,556రూపాయలు ఈ పాప వైద్యం నిమిత్తం ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయమన్నారు ఈ కార్యక్రమంలో ప్రకాష్ దంపతుల తో పాటు అయన మిత్రబృందం మైన దారం శ్రీనివాసరావు, బచ్చు మూర్తి, కొండ్లె శ్రీనివాస్, కొత్తగుండ్ల కుటుంబరావు, పసుమర్తి రాము, వసుంధర రాము, నరిగే రవీందర్, గణేష్ సాయి ఫంక్షన్ హాల్ సిబ్బంది ఇందు, సుమ, పద్మ పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద విగ్రహ స్థాపనకు హామీ ఇచ్చిన పరుపాట

### ■ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 4 (నవభూమి):** రాయపర్తి మండలం కాట్రపల్లిగ్రామంలో స్థానిక వివేకానంద యూత్ అసోసియేషన్ వినతి మేరకు వారు నూతనంగా ఏర్పాటు చేస్తున్న వివేకానంద విగ్రహం కావాలని కోరగా వెంటనే స్పందించి వారి వినతి మేరకు విగ్రహాన్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తా అని హామీ ఇచ్చి, ఈ రోజు కొబ్బరికాయ కోట్టి, ముగ్గు పోసి పనులను ప్రారంభించిన.

**ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పరుపటి శ్రీనివాస్ రెడ్డి**

ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు లిసురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గజావెల్లి ప్రసాద్, చందు రామ్ యూసఫ్ స్థానిక వివేకానంద యూత్ అసోసియేషన్ కమిటీ నాయకులు శ్రీనివాస్, ముప్పిడి మహేష్, బోనగిరి సతీష్, తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వైద్య శాఖ ప్రజలకు సేవా దృక్పథంతో పనిచేయాలి
- ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది విధులకు సకాలంలో హాజరు కావాలి
- ఆసుపత్రి ఏర్పాటు చేసిన వైద్యసేవల సూచికలు, హెల్ప్ డెస్క్ పరిశీలన
- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, మార్చి 04:** ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య శాఖ సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని మంగళవారం జిల్లా కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి, వెయిటింగ్ హాల్, ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్, ఎంపిహెచ్ డబ్ల్యు. ట్రైనింగ్ సెంటర్, ఎంసిహెచ్, ఓపి, ఇన్ పెషెంట్ వార్డు, అవుట్ పేషేంట్ వార్డు, గుండె సంబంధిత సెంటర్, కళ్ల చికిత్స కేంద్రం, గర్భిణీ స్త్రీల వార్డ్, మైత్రి ట్రాన్స్ క్లినిక్, మందులు, సరుకులు నిల్వ చేసే స్టోర్ రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడా ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండాలని తెలుపుతూ, ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ అధికారులతో కలిసి ఆసుపత్రి మొత్తం తిరిగి నూతనంగా నిర్మిస్తున్న భవనాలను పరిశీలించారు. కావలసిన వసతి ఏర్పాట్లపై, పార్కింగ్, టాయిలెట్స్ నిర్మాణాల కోసం అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. దివ్యాంగులచే నిర్వహిస్తున్న పెయిడ్ పార్కింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తి పథకంలో భాగంగా హాస్పటల్ లో నడుపుతున్న క్యాంటీన్ ను కలెక్టర్ సందర్శించారు. నిర్వాహకులతో ముచ్చటించారు. వైద్య కోసం వచ్చే వారికి, వారి సహాయకులకు మంచి రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించవద్దని సూచించారు. ఆనతరం హాస్పటల్ లో రోగులకు, వారి సహాయకులకు సత్యసాయి సేవా అన్నదానం కార్యక్రమంలో కలెక్టర్ భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రిలో రోగులకు అందించే పౌష్టికాహారం, భోజనం రుచికరంగా, పౌష్టికాహారంతో కూడుకున్నదై ఉండాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో మందుల రికార్డులు, ఇతర రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు వివరించారు. హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం క్రింద జిల్లా ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్ విభాగం ఏర్పాటు చేసి రక్తపోటు, వృద్ధాప్య సేవలు, మానసిక సమస్యలు, కిడ్నీ, కాలేయ సమస్యలు, నోటి సమస్యలు, క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నివారణకు వైద్య సౌకర్యాలు కల్పించమని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ బి. కిరణ్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.






# వీరయ్య పోరాట పటిమలు మరువలేనివి




**గార్ల, నవభూమి, మార్చి 4:** మార్క్సిజం, లేనినిజం, మావో ఆలోచన విధానం వెలుగు లో దోపిడీ రహిత సమాజం కోసం అలుపెరుగని పోరాటాలు సాగిస్తూ అమరత్వం పొందిన గౌని వీరయ్య సేవలు మరువలేనివని న్యూ డెమోక్రసి మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జడ సత్యనారాయణ అన్నారు. గార్ల మండలం మద్ది వంచలో మంగళవారం వీరయ్య 40వ వర్ధంతి వేడుకలను న్యూ డెమోక్రసి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరయ్య పల్లెల్లో పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎన్నో ప్రజా ఉద్యమాలు నిర్వహించి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేశారన్నారు. వీరయ్య పోరాట స్ఫూర్తితో నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలను అమలు చేయడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, ఇందుకు వ్యతిరేకంగా కార్యకర్తలు ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గౌని భద్రయ్య, కుసిని బాబు, మల్లేష్, రంగారావు, పాండు రంగ, శ్రీ రాములు, కృష్ణ, శ్రీనివాస్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ చర్యను నిరసిస్తూ రాస్తారోకో



**గార్ల, నవభూమి, మార్చి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వామపక్ష పార్టీల కార్యకర్తలు మంగళవారం గార్ల లో రాస్తారోకో నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్ లో బైఠాయించి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చెయ్యడం తో వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే పలు వాహనాల రాకపోకలకు అర్ధగంట సేపు అంతరాయం కలిగింది. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఏఒక్క హామీని అమలు చెయ్యలేదని, మాటల గారడీ తో ప్రధాన మంత్రి మోడీ, మంత్రులు కాలం వెళ్లబుచ్చుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు జడ సత్యనారాయణ, కందునూరి శ్రీనివాస్, అలవాల సత్యవతి, జి.సక్రు, జంపాల వెంకన్న, మహేశ్వర రావు, వీరభద్రం, వీరస్వామి, అలవాల రామకృష్ణ, నాగేశ్వరరావు, శంకర్, నాగరాజు, రమేష్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# 40 రోజులపాటు క్రైస్తవుల ఉపవాస దీక్షలు



**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 4:** క్రైస్తవులు తమ హృదయాంతరాలలో దేవుని పట్ల అచంచల విశ్వాసాన్ని నిలిపేందుకు బుధవారం నుంచి లెంట్ డేస్ లో ఉపవాస దీక్షలను ఆచరిస్తున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్ సి ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలిపారు. 40 రోజుల తపస్సు కాలంతో పాటు పలు అంశాల గురించి ఆయన వివరించారు. దేవునికి తమ హృదయాలను సామీప్యం చేసుకునేందుకు విభూది బుధవారం నుంచి 40 రోజులపాటు తపస్సు కాలంలో ఉపవాస దీక్షలు ఆచరిస్తున్నట్టు ఆయన తెలిపారు.

# వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్

- ఖమ్మం టూ టౌన్ ఇన్స్‌పెక్టర్ బాలకృష్ణ




**ఖమ్మం నవభూమి మార్చి 4 :** గత కాలంగా నగరంలో పలు నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రౌడీ షీటర్ ముద్ధంగుల నవీన్(29) తో పాటు పాత నేరస్తుడు మంజుల విజయ్ కుమార్ (27) లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్‌పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. విజబుల్ పోలీసింగ్ లో భాగంగా సోమవారం బిఆర్ఎస్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్ఎస్పీ కాలనీలో ఎస్సై రామారావు ఆధ్వర్యంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులను చూసి అనుమానాస్పదంగా పారిపోతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని విచారించగా ద్వారక నగర్ ప్రాంతానికి చెందిన పాత నిందుతులు ముద్ధంగుల నవీన్, మంజుల విజయ్ కుమార్ గా గుర్తించి అరెస్ట్ చేసినట్లు వివరాలు తెలిపారు. గత నెల 9 న ఎన్ఎస్పీ కాలనీలో స్కూటీపై వెళుతున్న వ్యక్తి అపి బెదిరించి బ్యాగ్ లో వున్న 30,000/- రూపాయలు లాక్కొని పారిపోయారని, అదేవిధంగా అదేవిధంగా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కవిరాజునగర్ లో గత నెల 14వ తేదీ అర్ధరాత్రి మోటార్ సైకిల్ పై వెళ్తున్న వ్యక్తి కళ్ళల్లో కారం చల్లి బ్యాగు లాక్కొనటానికి ప్రయత్నించగా అతను ప్రతిఘటించడంతో వీరిద్దరూ పారిపోయినారని పోలీసుల విచారణలో నిందుతులు వెల్లడించారని తెలిపారు. ఎవరైనా మోటార్ సైకిల్ మీద బ్యాగులల్లో డబ్బులు తీసుకు వెళ్తున్న వారిని గమనించి వారిని అడ్డగించి డబ్బులు లాక్కోవడానికి ప్రయత్నిస్తూ ఉంటారని అన్నారు. ఈ కేసులోని మొదటి వ్యక్తి అయినా నవీన్ ఖమ్మంలో గత కొన్ని సంవత్సరాల నుంచి రోడ్లపై గొడవలు చేస్తూ సెటిల్మెంట్లు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని, అలాగే రెండు హత్యయత్నంతో పాటు సుమారుగా 10 కేసులలో నిందుతుడుగా వుండి జైలుకు పోయి బెయిల్ పై వచ్చినట్లు తెలిపారు. ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ కూడా ఉందని పెర్కొన్నారు. మరో నిందుతుడు మంజుల విజయ్ కుమార్ పై 2021 సంవత్సరంలో ఖమ్మం అర్బన్ పోలీసులలో గంజాయి కేసు కూడా ఉందని తెలిపారు.వీరి నుండి ఒక స్కూటీని సెల్ ఫోన్ స్వాధీనపరచుకోవడం జరిగిందని తెలిపారు.

# గార్లలో మణుగూరు ఎక్స్ ప్రెస్ రైలు కోసం ఎంపీకి వినతి



**గార్ల, నవభూమి, మార్చి 4:** దక్షిణ మధ్య రైల్వే శాఖ అర్ధాంతరంగా రద్దు చేసిన మణుగూరు ఎక్స్ ప్రెస్ రైలు నిలుపుదలకు కృషి చేయాలని గార్ల మండల అఖిల పక్షం నాయకులు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాం నాయక్ కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం గార్లలో ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బలరాం నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ప్రతి నిత్యం ప్రయాణికులు సికింద్రాబాద్, కొత్త గూడెం, మణుగూరు ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారని, దక్షిణ మధ్య రైల్వే అధికారులు అర్ధాంతరంగా రద్దు చెయ్యడం తో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని వారు ఎంపీ కి వివరించారు. దీంతో స్పందించిన ఎంపీ బలరాం నాయక్ రైల్వే మంత్రికి విషయాన్ని వివరించి మణుగూరు ఎక్స్ ప్రెస్ రైలు నిలిచే విధంగా కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు రావూరి వెంకట్రామయ్య, దనియాకుల రామారావు, గుండా వెంకట్ రెడ్డి, మాలోతు వెంకట్ లాల్, కందునూరి శ్రీనివాస్, జడ సత్యనారాయణ, జి. సక్రు, తాళ్ళ పల్లి కృష్ణ గౌడ్, పానుగంటి రాధా కృష్ణ, ఈశ్వర లింగం, హతీరాం, సత్య నారాయణ రెడ్డి, వెంకట్ రెడ్డి, గుగులోతు శ్రీను, రవి, పృథ్వీ,తదితరులు పాల్గొన్నారు.

# అండగా ఉంటా: ఎమ్మెల్యే ఆదినారాయణ





**దమ్మపేట మార్చి 4 నవభూమి:** ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దమ్మపేట మండలంలో మంగళవారం విస్తృతంగా పర్యటించి. పలువురిని పరామర్శించారు. దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామంలో పెరాలసిస్ తో బాధపడుతున్న పెనుబల్లి నానారావుని పరామర్శించి మెరుగైన వైద్యం అందించేందుకు కృషిచేసి ఫిజియోథెరపీ అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అశ్వారావుపేట మండలం సున్నంబట్టి గ్రామంలో పైదా మోహన్ రావు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అదే గ్రామంలో ప్రమాదంలో వగ్గెల నరేష్ కుమారుడు ధనుష్ కుమార్ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలన్నారు. ఏదైనా సహాయం కావాలంటే తనకు తెలియచేయాలని సూచించారు.

# మణుగూరు నుండి చర్లకు పడవ ప్రయాణాన్ని పరిశీలించిన కలెక్టర్

- చర్ల ఇసుక రీచ్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్







**మణుగూరు మార్చి 4 నవభూమి ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ పర్యాటక రంగం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి సుడిగాలి పర్యటనలతో జిల్లా అంత చుట్టేస్తున్నారు. మణుగూరు నుండి గోదావరి నది పై పడవ ప్రయాణం ద్వారా చర్లకు ప్రయాణించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్. మంగళవారం మణుగూరు పర్యటన అనంతరం కలెక్టర్ గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించి, మణుగూరు మల్లేపల్లి నుండి పడవ ద్వారా చర్ల మండలం పెద్దిపల్లి కు ప్రయాణించారు. అనంతరం చర్లలో వీరాపురం, మొగళ్ళపల్లి, చింతకుంట ఇసుకరీచులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రీచ్ లలో రెవెన్యూ,మైనింగ్, టిఎస్ఎండి లు ఇసుక రవాణా ద్వారా వచ్చే రెవెన్యూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే ఇసుక అక్రమ రవాణాను అరికట్టి, రెవెన్యూ ను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇసుక రీచుల్లో నిల్వ ఉన్న ఇసుక స్టాక్ నిల్వలను పరిశీలించారు. ఇసుక రీచుల్లో స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. సొసైటీలు ఇసుక రవాణా ద్వారా రెవెన్యూ చేకూర్చాలని సూచించారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చర్ల తాసిల్దార్ శ్రీనివాస్, మైనింగ్ శాఖ అధికారి దినేష్, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల ద్వారా పెట్రోల్ బంకుల నిర్వహణ

- మారుమూల గ్రామాలలో ప్రతి ఇంటికి తాగునీరు అందాలి
- పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం మార్చి 4 నవభూమి ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం ఐ డి ఓ సి నుండి జిల్లాలోని ఆర్డీవోలు, జడ్పీ సీఈవో, తాసిల్దార్లు, నీటిపారుదల శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏటీఎం లతో స్వయం సహాయక బృందాల ద్వారా పెట్రోల్ బంకు నిర్వహణ, యు డి ఐ డి సదరం, పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, వేసవి ముందస్తు జాగ్రత్తలు, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిశీలన, త్రాగునీటి సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని, వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు బ్యాంకు ద్వారా రుణాలు ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మహిళలు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ పెట్రోల్ బంక్ స్థాపన కొరకు జిల్లాలో రహదారి పక్కన 10 కుంటల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించవలసిందిగా అధికారులను ఆదేశించారు. సదరం శిబిరాలలో వైకల్య నిర్ధారణ కోసం వచ్చేవారికి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. సదరం సేవలను సులభతరం చేస్తూ ఇటీవల కొత్తగా యూనిక్ డిజేబులిటీ ఐడి ( యు డి ఐ డి ) పోర్టల్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో సదరం సర్టిఫికెట్ల కోసం ఇకనుండి యు డి ఐ డి పోర్టల్ ద్వారానే దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. దరఖాస్తుదారులు సదరం శిబిరానికి ఎప్పుడు హాజరు కావాలనేది ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందుతుందని ఆయన తెలిపారు. దరఖాస్తు సమయంలో అక్షర దోషాలు, ఇతర తప్పులు కు ఆస్కారం లేకుండా మీసేవ నిర్వాహకులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు ఐదు రకాల కేటగిరీల దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేదని కొత్తగా రూపొందించిన యు డి ఐ డి హెూటల్లో 21 రకాల కేటగిరీలను చేర్చారని కలెక్టర్ వెల్లడించారు. సదరం సర్టిఫికెట్లను స్మార్ట్ కార్డు రూపంలో పోస్టల్ శాఖ ద్వారా ఇంటికి పంపిస్తారని ఆయన తెలిపారు. రానున్న వేసవి కాలంలో ఎండల తీవ్రత,వడగాలను అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున త్రాగునీటి ఎద్దడి రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మారుమూల గ్రామాల్లోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని,నీటి సరఫరా లో తలెత్తే సమస్యలను త్వరితగతిన పరిష్కరించి అంతరాయం లేకుండా నీటి సరఫరా అందించాలన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించేలా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను గుర్తించి నివేదికలను త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను కూల్చి వేసవి సెలవులు నాటికి పనులు ప్రారంభించి సెలవులు అనంతరం పాఠశాలల ప్రారంభం నాటికి నూతన భవనాలను నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో సీడ్ బ్యాంక్ లను నిర్వహించాలని,విద్యార్థులకు విత్తనాల సేకరణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఇప్ప,కరక్కాయ ముష్టి, సుబాబులు ఏ పాఠశాలలో అధికంగా విత్తనాలను సేకరిస్తారో వారికి ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ధరణి మాడ్యూల్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లో లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అన్ని దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని,పెండింగ్ దరఖాస్తులు ఏ కారణం తోటి పరిష్కరించలేదో ఈ సమాచారాన్ని పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు, కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, ఆర్ ఎం ఓ రమేష్,మిషన్ భగీరథ ఈ ఈ లు నలిని, తిరుమలేష్, డి ఎల్ పి ఓ భద్రాచలం సుధీర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్ పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు

### చర్యలు తీసుకుంటామన్న ఎస్ఐ



**కల్లూరు, నవభూమి, మార్చి 4:** ఇటీవల మాధ్యమిక ప్రసారాలలో, జర్నలిస్టులపై వాడకూడని పదాలతో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, హల్ చల్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలంటూ, కల్లూరు మండల జర్నలిస్టులు పోలీస్ స్టేషన్లో ఎస్సై డి హరితకు మంగళవారం ఫిర్యాదు చేసి వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులు అక్షర జ్ఞానం లేని వారని, అర్ధ జ్ఞానంతో మేధావులలా ఫోజులు కొడుతున్నారని, వాడకూడని అసభ్యకర పద జాలాలతో మాట్లాడుతూ, కల్లూరు మండలానికి చెందిన ఓ వ్యక్తి రెచ్చిపోయాడు. స్పందించిన ఎస్సై హరిత, విచారించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలానికి చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు ఆత్మవిశ్వాసంతో రాయాలి

### ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పిన ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ



**ములకలపల్లి మార్చి 4 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్మీడియట్ పరీక్షలు ఆత్మవిశ్వాసంతో రాయాలని కష్టపడి చదివిన దాన్ని శ్రద్ధతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని పరీక్ష కేంద్రానికి సమయానుకూలంగా వెళ్ళాలని ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ కోరారు. మీ భవిష్యత్ కి ఇది పునాది లాంటిది అని, ఇక్కడ మెరుగైన ఫలితాలు సాధిస్తే భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి చేరుకుంటారని మీ గ్రామానికి మంచి పేరు తేవాలని, మీ తల్లిదండ్రుల కలలు నిజం చేయాలని ఆకాంక్షించారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తే చర్యలు

### ఎస్సై ఎన్.రాజారాం



**కారేపల్లి,నవభూమి,ఫిబ్రవరి4 :** సోషల్ మీడియాలో రెచ్చగొట్టె ప్రకటనలు చేస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం ఒక ప్రకటనలో హెచ్చరించారు. కారేపల్లి మండల కేంద్రంలో విభిన్న వర్గాల మధ్య భూ వివాదమై సోషల్ మీడియాలు ప్రకటనలు చేస్తున్నారు. ఈనెపథ్యంలో ఎస్సై ఎన్.రాజారాం ప్రకటన విడుదల చేశారు. మతాలు, ఆరాధ్య ద్కెవాలను కించపరుస్తూ సామాజిక మాధ్యంలో పోస్టులు పెట్టినా, వాయిస్ రికార్డులు పెట్టినా అట్టి వారిపై శాంతిభద్రతల పరిరక్షణ ఉద్దేశంతో చర్యలు తీసుకుంటామన్నారు. పోస్టు పెట్టిన వ్యక్తుతో పాటు, గ్రూపు అడ్మిన్లపై కూడా చర్యలు ఉంటాయన్నారు. ప్రజలు సహనంతో ఉండాలని కోరారు.

# భూ సేకరణ చట్టం ద్వారా బిటిపిఎస్ రైల్వే ట్రాక్

- భూ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించాలి





**మణుగూరు మార్చి 4 నవభూమి ప్రతినిధి:** బిటిపిఎస్ రైల్వే ట్రాక్ భూ నిర్వాసితులు జిల్లా కలెక్టర్ తో, మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో చర్చలకు ప్రస్తుత భూమి విలువ ప్రకారం రేటు ఇవ్వాలని, అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లేదా నిర్వాసితులకు ఉద్యోగం ఇవ్వాలని కోరిన భూ నిర్వాసితులు. మంగళవారం ఇప్పలసింగారం పంచాయతీలోని బిటిపిఎస్ రైల్వే ట్రాక్ భూ నిర్వాసితులు, జిల్లా కలెక్టర్ చర్చలకు తహసీల్దార్ కార్యాలయంలో భూములు కోల్పోతున్న భూమికి మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని అలాగే 18 సంవత్సరాలు నిండిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లేదా ఉద్యోగం లేదా కంపెని లాభాలలో నిర్వాసితులకు వాట ఇవ్వాలని, అనే ప్రధాన డిమాండ్లు కలెక్టర్ కి తెలియజేయడం జరిగింది. దీనికి కలెక్టర్ గతంలో ఇచ్చినట్టు ఇప్పుడు ఇవ్వడం కుదరదని, అలాగే భూమి ఎక్కువ పోవడం లేదు కాబట్టి, ఆర్ అండ్ ఆర్ ఇవ్వడం జరగదని, అసలు ఇది భూ సేకరణ చట్టంలోనే లేదు అని తెలియజేయడం జరిగింది. దీనితో 2013 భూ సేకరణ చట్టంలోనే ఇవన్నీ ఉన్నాయని ఏజెన్సీ ఏరియాలో భూసేకరణ చట్టం తప్పనిసరిగా పాటించాలని, నిర్వాసిత కుటుంబాలకు సంబంధించి గతంలో హైకోర్టు వివిధ సందర్భాలలో ఇచ్చిన తీర్పులను, భూసేకరణ చట్టం లోని వివరాలను జిల్లా కలెక్టర్ కి నిర్వాసితులు మరియు వారి తరుపున హాజరు అయిన వారు వివరించడం జరిగినది.. దానికి సమాధానంగా కలెక్టర్ భూమి ఎక్కువ మొత్తం పోతేనే ఆర్ అండ్ ఆర్ వర్తిస్తుంది మీవి ఎక్కువ భూములు పోవడం లేదు కాబట్టి వర్తించదు అని చెప్పి, అవి కాకుండా ప్రభుత్వం నుండి మీకు అన్ని విధముల సహాయం చేస్తాం స్వయం ఉపాధి పథకాలు, మిగిలిన భూములలో డ్రిప్ సౌకర్యం, పామాయిల్ సాగుకు కావాల్సిన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తాము అని తెలియజేశారు. దీనికి నిర్వాసితులు తమకు కావాల్సింది భూసేకరణ చట్టం ప్రకారం మాకు ప్రభావిత కుటుంబాలకు రావాల్సిన ఆర్ ఆర్ ప్యాకేజీ లేదా ఉద్యోగం ఇస్తేనే భూసేకరణకు ఒప్పుకుంటాము లేని యెడల భూములు ఇచ్చే ప్రసక్తే లేదు మీరు ఏమి తెలియజేసిన మాకు వ్రాత పూర్వకముగా తెలియజేసిన యెడల మేము చర్చించి మా యొక్క తుది నిర్ణయం తెలియజేస్తాము అని చెప్పి చర్చలను అర్ధాంతరంగా ముగించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సోడే వెంకటేశ్వర్లు, భూ నిర్వాసితులు పాల్వంచ శ్రీను, సోడే రామచంద్రు, సోడే బుచ్చిరాములు, సోడే రవి కుమార్, బండారు కృష్ణ, నరసింహారావు. బండారు గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# జూలురుపాడుకు తరలి రానున్న గోదావరి జలాలు

- సీతారామ ప్రాజెక్ట్ మొదటి ఫలితం రాజీవ్ లింక్ కెనాల్
- గోదావరి కృష్ణా నదుల అనుసంధానం
- నేడే గోదావరి జలాలకు హారతి కార్య క్రమం
- హాజరుకానున్న మంత్రి తుమ్మల,ఎమ్మెల్యే రాందాస్



**జూలురుపాడు,మార్చి 04 (నవభూమి ప్రతినిధి)** గత రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం,భద్రాద్రి,మహబూబ బాద్ మూడు జిల్లాల పరిధిలో లక్షలాది ఎకరాల కు సాగు నీరు అందించేందుకు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా 2016 లో చేపట్టింది.దశాబ్ద కాలం అనంతరం బుధవారం తొలి ఫలితం రానుంది.జూలురుపాడు వద్ద గల ప్రధాన కాల్వ నుంచి గోదావరి కృష్ణా నదుల అనుసంధాన రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా జరుగనుంది.తరలివచ్చే గోదావరి జలాల కు రాష్ట్ర వ్యవసాయ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ గంగా హారతి ఇచ్చి స్వాగతించనున్నారు.సంవత్సర కాలం క్రితం అకస్మాత్తుగా తెర పైకి వచ్చిన రాజీవ్ లింక్ కెనాల్ కథా కమామీషు.సీతారామ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యం గోదావరి జలాలను మూడు జిల్లాల పరిధిలో లక్షలాది ఎకరాల కు సాగునీరు అందించటం. ప్రాజెక్ట్ పూర్తి కావటానికి కనుచూపు మేరలో అవకాశం లేదు. నిధుల కొరత తో పాటు సమయము పడుతుంది.100 కి. మీ కాలువ పనులు జూలూరుపాడు వరకు పూర్తి అయ్యాయి. మంత్రి తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల కాళ్ళ గోదావరి జలాల తో పావనం చేస్తానని మాట ఇచ్చారు.యాసంగి పంటకు సాగర్ జలాలు చివరి ఆయకట్టుకు అందడం లేదు.రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా ఏనుకూరు వద్ద సాగర్ జలాలతో అనుసందానం చేస్తే సత్తుపల్లి,వైరా,మధిర నియోజక వర్గాల పరిధిలో నీటి స్థిరీకరణ జరుగుతుందని దీనితో సీతారామ ప్రాజెక్ట్ ఫలితాన్ని ప్రజలకు అందించవచ్చని జిల్లా మంత్రులు నీటి పారుదల మంత్రి,ముఖ్య మంత్రి తో చర్చించి రాజీవ్ లింక్ కెనాల్ రూపకల్పన జరిగింది.గత పార్లమెంట్ ఎన్నికల ముందు మార్చి 13 వ తేదీన వైరా లో శంకు స్థాపన గావించారు. ఆగస్ట్ 15 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూసుగూడెం వద్ద పంప్ హౌజ్ ద్వారా నీటిని విడుదల చేశారు.అనంతరం వైరా బహిరంగ సభలో జాతికి అంకితం చేశారు.అన్ని పనులు పూర్తి చేసుకొని నేడు మండలానికి గోదావరి జలాలు తరలి రానున్నాయి.ప్రధాన కాలువ 100 వ కిలోమీటర్ వద్ద రాజీవ్ లింక్ కెనాల్ ఏర్పాటు చేశారు. దూరం 8.6 కి.మి.,అంచనా వ్యయం సుమారు 85 కోట్లు.ఏనుకూరు ఎన్ యస్ పి కెనాల్ 52 వ రెగ్యులేటర్ వద్ద కలుస్తుంది.సాగర్ కాలువ కింద 87,000 ఎకరాలు,వైరా ప్రాజెక్ట్ కింద 17,000 ఎకరాలు,లంకా సాగర్ ప్రాజెక్ట్ కింద 7000 ఎకరాలు మొత్తం లక్షా పదకొండు వేల ఎకరాలు ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అధికారులు తెలిపారు.భూమి కోల్పోయిన రైతులకు సుమారు 35 కోట్లు విడుదల అయినట్లు తెలుస్తోంది.లింక్ కెనాల్ పరిధిలో రెండు రెగ్యులేటర్ లు, 7 చోట్ల బ్రిడ్జి లు,7 చోట్ల వాగుప్రాంతాలలో (సూపర్ పేసేజ్) నిర్మాణాలు,హిమాంనగర్ గ్యాస్ స్టేషన్ వద్ద అండర్ గ్రౌండ్ పైప్ లైన్ ద్వారా ఏర్పాట్లు చేశారు.అనంతరం డిస్ట్రిబ్యూటరీ కాలువల ద్వారా మండలానికి సాగునీరు అందనుంది.ఏదిఏమైనా జిల్లా రైతులకు గోదావరి జలాలను అందుబాటులోకి తెస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు అభినందిస్తున్నారు.కార్య క్రమ ఏర్పాట్లను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ళ వెంకట రెడ్డి,మంగీలాల్,లచ్చు,నవీన్,ఆర్ కె, రాంబాబు తది తరులు పరిశీలించారు.

